ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:12.09.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఈరోజు మరణించారు.

2. ఈనెల 17న జరగనున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారు.

3. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే - పాడి కౌశిక్ రెడ్డి నివాసంపై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే - ఆరెకపూడి గాంధీ దాడి చేసిన ఘటనలో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు.

4. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం తెలంగాణ ప్రభుత్వం తన విధానాన్ని ఆవిష్కరిస్తుంది.

**SITARAM YECHURI:**

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ఈరోజు మరణించారు. ఆయన వయస్సు 72 సంవత్సరాలు. దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీతారాం ఏచూరి గత కొన్ని రోజులుగా వెంటిలేటర్ పై ఉన్నారు.

**NSD**

**ADD YECHURI:**

కమ్యూనిస్టు అగ్రనేత సీతారాం ఏచూరి మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు . కార్మికవర్గం కోసం సీతారాం ఏచూరి చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్న

ఆయన - భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. సీతారాం ఏచూరి ఆకస్మిక మృతి పట్ల బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏచూరి అట్టడుగు స్థాయి నుంచి ఎదిగి గొప్ప నాయకుడయ్యారని త మ సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఏచూరి మృతి వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమానికి - ముఖ్యంగా సీపీఎంకు తీరని లోటని సీపీఐ నేత నారాయణ అన్నారు. సీతారాం ఏచూరి మృతి పట్ల - మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు త మ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఏచూరి మృతి శ్రామిక శక్తికి , సెక్యులరిజానికి తీరని లోటని ఒక సందేశంలో పేర్కొన్నారు.

**MSL**

**ADDITION SITHARAM YECHURI:**

ఏచూరి మూడు దశాబ్దాలుగా సీపీఎం అత్యున్నత నిర్ణయాధికార సంస్థ పొలిట్‌బ్యూరోలో సభ్యుడిగా ఉన్నారు. 2005 నుండి 2017 వరకు రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాల , జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం లో సీతారాం పూర్వ విద్యార్థి. ఏచూరి తన రాజకీయ జీవితాన్ని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాతో ప్రారంభించి 1975లో CPIMలో చేరారు.

**DESK**

**CS:**

ఈనెల 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ , నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. అంతకుముందు శాసనసభ ఎదురుగా ఉన్న గన్ పార్క్ లో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి అమరవీరులకు నివాళులర్పిస్తారు. ఈరోజు సచివాలయంలో అధికారులతో సమావేశమై ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను శాంతికుమారి పరిశీలించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**PN**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

ఈనెల 17 వ తేదీన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పక్కాగా నిర్వహించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ శాఖలకు చెందిన అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఈరోజు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

పిటిసి, జనగామ

**ATTACK:**

హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. ఈ ఉదయం కొండాపూర్‌లోని కౌశిక్‌రెడ్డి నివాసంపై ఆరెకపూడి గాంధీ తన అనుచరులు దాడి కి పాల్పడ్డారు. హైదరాబాద్‌లోని ఆరెకపూడి గాంధీ నివాసంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయడంతో పాటు ఆయనకు బీఆర్ఎస్ కండువా అందజేస్తానని కౌశిక్ రెడ్డి ప్రతిజ్ఞ చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కౌశిక్ రెడ్డిని గృహనిర్బంధం చేసి ఆరెకపూడి గాంధీ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఆరెకపూడి గాంధీ - పార్టీ ఫిరాయించి పీఏసీ చైర్మన్ పదవిని స్వీకరించి ద్రోహం చేశారని, కౌశిక్ రెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇబ్బందులను ఊహించి ఇద్దరు ఎమ్మెల్యేల ఇళ్ల దగ్గర భారీగా పోలీసు బలగాలను మోహరించారు.

**ADD ATTACK:**

ఇదిలా ఉండగా , బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడిని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు , మాజీ మంత్రి హరీశ్ రావు ఖండించారు . కాంగ్రెస్ - హింసను ప్రేరేపిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఫ్యాక్షనిజం , రౌడీయిజానికి దిగజారుతున్నారని అన్నారు. పథకం ప్రకారం జరిగిన దాడికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యులన్నారు.

**PTC, HYD**

**ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ అరెస్టు..**

కాగా, బీఆర్ఎస్ ఎంఎల్ఏ పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి ఘటనకు సంబంధించి ఎంఎల్ఏ అరికేపూడి గాంధీ ని పోలీసులు అరెస్టు చే సి నార్సింగి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

పీటీసీ, రంగారెడ్డి

**బీజేపీ సభ్యత్వ నమోదు - బండి సంజయ్**

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సికింద్రాబాద్ జనరల్ బజార్ లోని పలు షాపుల్లో బీజేపీ సభ్యత్వ నమోదు చేయించారు. అనంతరం మాట్లాడుతూ బండి సంజయ్ ... పోలింగ్ బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొంటున్నార ని అన్నారు. కిషన్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో సాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు.

HYD -PTC

**PM-PARALYMPICS:**

పారిస్ పారాలింపిక్స్ లో పాల్గొన్న భారత బృందంతో ప్రధా నమంత్రి నరేంద్రమోదీ ఈరోజు సంభాషించారు. ప్రతిష్టాత్మకమైన ఈ క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన వారిని , పాల్గొన్న వారిని మోదీ అభినందించారు. ఏడు స్వర్ణాలు , తొమ్మిది రజతాలు , పదమూడు కాంస్య పతకాలతో 29 పతకాలను గెలుచుకోవడం ద్వారా భారతదేశం పారాలింపిక్స్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవియా, భారత పారాలింపిక్ కమిటీ అధ్యక్షుడు దేవేంద్ర ఝఝరియా కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

**KTR:**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం - వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని , రైతులకు రైతు భరోసాతో సహా ఇతర హామీలను నెరవేర్చడంలో విఫలమైందని - బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు తప్పుపట్టారు. రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో విఫలమైనందున రాష్ట్రంలో పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలకు ఎన్నిసార్లు వెళ్లినా రుణమాఫీ పొందలేక మేడ్చల్‌కు చెందిన రైతు సురేందర్‌రెడ్డి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటనను రామారావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. చాలా కాలం నుంచి అప్పులు తీర్చలేక ఒక రైతు చనిపోయాడని రామారావు అన్నారు.

**PN**

**<u>గణేశ్ నిమజ్జనం</u>**

గత రెండేళ్లుగా గణేశ్ నిమజ్జన ఉత్సవాలకు గత ప్రభుత్వం ఏ విధంగా అవకాశం ఇచ్చి, సహకరించిందో ఈసారి కూడా అదే విధంగా అనుమతించాలని - భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఈరోజు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ... గణేశ్ విగ్రహాలను శాంతియుతంగా ఎటువంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనం చేసుకునే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. హుస్సేన్ సాగర్లో నిమజ్జనం నిలిపివేశామని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినట్లు పోలీసుల పేరుతో ట్యాంక్ బండపై ఫ్లెక్సీలు కట్టడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి తెలిపారు.

PN

**<u>MSME:</u>**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం రాష్ట్ర ప్రభుత్వం తన విధానాన్ని ఈనెల 18న ఆవిష్కరించనుంది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి MSMEల కోసం ప్రత్యేక విధానాన్ని ప్రారంభిస్తారని పరిశ్రమలు , IT శాఖ కార్యదర్శి జయేష్ రంజన్ చెప్పారు.

వీటిలో ఒకటి - డిఫెన్స్, ఏరోస్పేస్ MSMEలకు సాంకేతికతను సులభతరం చేయడానికి 100 కోట్ల రూపాయల నిధి ని ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు. ఇటువంటి సహాయాన్ని అందించే రాష్ట్రాల్లో దేశంలోనే తెలంగాణ మొదటిదని ఆయన అన్నారు. ప్రతిపాదిత MSME పాలసీలో కనీసం 60% నుండి 70% మంది వినియోగదారులు రక్షణ , అనుబంధ రంగాల నుండి ఉంటారని ఆయన చెప్పారు.

**DESK**

**ALL INDIA RADIO : HYDERABAD**

**(Released at 04:20pm) REGIONAL NEWS BULLETIN 12th SEPT, 2024**

**SDP: HR PAGE NO: 01**

**<u>GLOBAL BIO-INDIA:</u>** Union Minister of State for Science and Technology, Dr. Jitendra Singh, today said India is ushering in an exciting time for a biotechnology-based bio-revolution. Addressing the Global Bio-India 2024 at Bharat Mandapam in New Delhi, Dr. Singh said that a bio-revolution could have the same impact for India that IT revolution once had for the Western world. Talking about the Global Bio-India 2024, the Minister said it would serve as a business networking platform for various entities, including ministries, State governments, start-ups, researchers, bio-clusters, investors, international bodies, policymakers, and industry leaders. The Global Bio-India 2024 is a major international congregation of biotechnology stakeholders showcasing India's biotech growth and opportunities to world.NSD10

**<u>AYUSH:</u>** The Ayush Ministry has resolved more than one thousand three hundred public grievances under Special Campaign 3.0. The Ministry said that the campaign was aimed at improving and maintaining cleanliness in the workplace. It also disposed various pending issues including 33 references from Members of Parliament, 18 Parliamentary Assurances and 187 public grievance appeals. The Ministry is now gearing up for the Special Campaign 4.0. NSD 6

**<u>CS:</u>** Chief Secretary Santhi Kumari informed that Chief Minister Revanth Reddy will hoist national flag at Public Gardens in Nampally in Hyderabad on the occasion of Telangana Praja Palana Dinothsavam to be held on 17th of this month. Prior to that, Chief Minister will pay tributes to martyrs at Telangana Amaraveerula Stupam at Gun Park opposite to Legislative Assembly. She convened a meeting with officials at Secretariat today and took stock of the